

నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్‌లో జరిగిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, బీఆర్ఎస్ నియోజకవర్గం ఇన్‌చార్జి సీహెచ్.ఆనంద్‌కుమార్‌గౌడ్



రెడ్‌హిల్స్ డివిజన్ చింతల్‌బస్తీలో  ఉత్సవాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ ఎంఎస్.ప్రభాకర్ రావు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్



కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్ బాపూఘాట్ సంగం రాం లీల మైదానంలో దసరా  ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమంలో పాల్గొన్న కార్వాన్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మిత్ర కృష్ణ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ చైర్మన్ బి.మహేందర్‌గౌడ్



గోల్కొండ కోటలో అమ్మవారికి పూజలు చేస్తున్న విజయ తెలంగాణ ఉత్సవ సమితి అధ్యక్షుడు జెన్న సుధాకర్, నాయకులు నవీన్



లంగర్‌హౌస్ సంగం వద్ద వేడుకలకు వచ్చిన వారికి వాటర్ పాకెట్లు అందజేందుకు వచ్చిన ఆరెకటిక సంఘం నాయకులు బందులాల్, మధుసూదన్, బ్రిజ్ మోహన్, రాజేందర్



మెహిదీపట్నం, హుమాయూన్‌నగర్‌లోని దేవునికుంట వేంకటేశ్వర స్వామి ఆలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చండీహోమం  ముగింపు కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్‌పర్సన్ ఎం.ఎస్.ఉషాప్రభాకర్ రావు పాల్గొని  పూజలు చేశారు. - మెహిదీపట్నం, అక్టోబర్ 24



కోకాపేటలో రావణదహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కుటుంబసభ్యులతో కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగర్ గ్రంథాలయం ఇన్‌చార్జి పచ్చ శ్రీనివాస్‌లు

# ఘనంగా విజయదశమి వేడుకలు

- **ముగిసిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు..**

**దుర్గామాత విగ్రహాల నిమజ్జనం**

మణికొండ/బండ్లగూడ/అత్తాపూర్, శంషాబాద్ రూరల్, అక్టోబర్ 24 : రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా విజయదశమి, దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్, మణికొండ, నార్సింగి, రాజేంద్రనగర్, అత్తాపూర్, బండ్లగూడ, మైలార్‌దేవ్‌పల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ డివిజన్ పరిధిలో, శంషాబాద్ మండలం తదితర ప్రాంతాల్లో విజయదశమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. శమి పూజలు నిర్వహించి ఒకరికి ఒకరు జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకొని ఆలింగనం చేసుకుంటూ చేసుకున్నారు. నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాత మంగళవారం పూజలు పూర్తయ్యాయి. దీంతో అమ్మవారిని శోభాయాత్రకు తరలించారు. ఈ సందర్భంగా పలు మండపాల్లో అమ్మవారి చీరల వేలంపాటలు పోటాపోటీగా జరిగాయి.

❖ విజయదశమిని పురస్కరించుకుని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నివాసానికి తరలివెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నార్సింగి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేశ్ యాదవ్, మాజీ ఎంపీపీ టి.మల్లేశ్, పార్టీ అధ్యక్షుడు ఆర్.నర్సింహా, మణికొండ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు బి.శ్రీరాములు, నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసంలో కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపి.. రాబోయో ఎన్నికల్లో అఖండమైన మెజార్టీని సాధించి నాలుగోసారి ప్రకాశ్‌గౌడ్‌ను గెలిపించుకుంటామని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

❖ శంషాబాద్ మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ తన్విరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. శంషాబాద్ జడ్పీటీసీ నీరటి తన్విరాజు దంపతులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఇంటికి చేరుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్న జడ్పీటీసీ తన్విరాజు దంపతులు



దసరా వేడుకల్లో భాగంగా అత్తాపూర్‌లో పోలీసులకు జ్ఞాపికను అందజేస్తున్న నాయకులు



రాంబాగ్ దేవాలయంలో రావణ దహనం

## అమ్మవారి ముక్కుపుడక రూ.2.25 లక్షలు



దుర్గామాత అమ్మవారి ముక్కుపుడకను మండలంలోని పెద్దగోల్కొండ గ్రామంలో జైయోగేశ్వర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా.. బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ రూ.2.25 లక్షలకు వేలంపాటలో దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్, చిరంజీవి, దేవదాసు, నరేందర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు. *– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 24*



## పండగకు పట్నం ఖాళీ

దసరా పండుగ సందర్భంగా ప్రజలంతా పల్లె బాట పట్టారు. దీంతో పట్నం రోడ్లని నిర్మానుష్యంగా మారాయి. బాలాపూర్ మండల పరిధిలోని బడంగ్‌పేట, మీర్‌పేట, మందమల్లమ్మ చౌరస్తా, ప్రధాన రహదారులన్ని వెలవెలబోయాయి. బాలాపూర్ చౌరస్తా నుంచి నాదర్‌గుల్ ప్రధాన రహదారి, మందమల్లమ్మ చౌరస్తా నుంచి శంషాబాద్ విమానాశ్రయం వెళ్లే దారి, మందమల్లమ్మ చౌరస్తా నుంచి సాగర్ రోడుపై వాహనాలు, జనసంచారం లేకుండా పోయింది. *– బడంగ్‌పేట, అక్టోబర్ 24*

## కళా సిల్క్ హ్యాండ్లూమ్ ప్రదర్శన ప్రారంభం

ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కమ్యూనిటీహాల్ భవనంలో కళా సిల్క్ చేనేత హ్యాండ్లూమ్ ప్రదర్శనను ప్రారంభించినట్లు నిర్వాహకులు వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రకాల చేనేత కళాకారులతో తయారు చేయబడిన కాటన్ చీరలు, చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్‌లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. చేనేత కార్మికులకు అండగా ఉండటానికి ఇలాంటి హస్తకళా ప్రదర్శనలు ఎంతోగానో ఉపయోగపడుతాయన్నారు. వారం రోజులపాటు ఈ ప్రదర్శన ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. *– ఆర్కేపురం, అక్టోబర్ 24*

